**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ. 08.03.2026** **సమయం. 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
2. రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈ నెల 16వ తేదీన ప్రారంభం కానున్నాయి.
3. పశ్చిమ బెంగాల్ పర్యటన సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అక్కడి మమతా బెనర్జీ ప్రభుత్వం అవమానించడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు.
4. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహిళాదినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

..........................................................................

**ముఖ్యమంత్రి**

మహిళలకు గుర్తింపు ఇవ్వాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ ప్రజా భవన్ లో జరిగిన మహిళా దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.....

**బైట్ రేవంత్ రెడ్డి**

**................డెస్క్**

**అసెంబ్లీ సమావేశాలు**

రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఈ నెల 16వ తేదీ, ఉదయం 11 గంటల 45 నిమిషాలకు ప్రారంభం కానున్నట్టు శాసనసభ కార్యదర్శి తెలిపారు. అలాగే శాసనమండలి సమావేశాలు కూడా అదేరోజు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు.

.....పిఎన్

**కిషన్ రెడ్డి**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పశ్చిమ బెంగాల్ పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ విషయంలో జరిగిన ఘటనలు తనను కలిచివేశాయని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రపతి కార్యక్రమంలో ఉద్దేశపూర్వకంగానే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొనకుండా ప్రొటోకాల్ ఉల్లంఘించారని మంత్రి పేర్కొన్నారు. ఇది దరదృష్టకరమైన సంఘటనగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రపతి పట్ల పశ్చమ బెంగాల్ ప్రభుత్వం అమర్యాదకరంగా వ్యవహరించిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. పశ్చిమ బెంగాల్ లో రాష్ట్రపతి ప్రొటోకాల్ విషయంలో జరిగిన ఘటన ప్రజాస్వామ్య విలువలను అపహస్యం చేసే విధంగా ఉందని రాజ్య సభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ విమర్శించారు. ప్రొటోకాల్ ఉల్లంఘన కేవలం రాజకీయ తప్పిదం కాదని, అది రాజ్యాంగ విలువలకు జరిగిన అవమానమని పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ పేర్కొన్నారు.

..........ఎక్స్

**టౌన్ హాల్ భవనం పునర్నిర్మాణం**

వంద ఏళ్లకు పైగా ఘన చరిత్ర కలిగిన తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలోని టౌన్ హాల్ భవనం పునర్నిర్మాణం పూర్తి చేసుకుని సరికొత్త శోభతో ఈరోజు పునఃప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ చారిత్రక కట్టడాన్ని పునః ప్రారంభించగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్

బాబు,అజరుద్దీన్,దామోదర్ రాజ నర్సింహ,జూపల్లి కృష్ణా రావు,వివేక్ వెంకటస్వామి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,పొన్నం ప్రభాకర్ తో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

.........**MSV/RNU**

**ఫుడ్ ప్రాసెసింగ్......**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామ పంచాయతీ లో గల రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ లోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఆహార ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహానికి కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ప్రారంభోత్సవం చేశారు.

**..........పిటిసి, మెదక్**

**రైతు మేళా**

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వేదికగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మెగా రైతు మేళా ఈ రోజు ప్రారంభమైంది. మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు ఈ రెండు రోజుల ప్రదర్శనను ప్రారంభించారు.

......పిటిసి, హైదరాబాద్

**అస్మిత పోటీలు**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో హైదరాబాద్, జింఖానా గ్రౌండ్స్ లో క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. దేశవ్యాప్తంగా 250 ప్రాంతాలలో ఏక కాలంలో నిర్వహించిన అస్మిత కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కవితా రెడ్డి, అంతర్జాతీయ రోయింగ్ క్రీడాకారిణి గీతాంజలి, ఆకాశవాణి అసిస్టెంట్ డైరెక్టర్ సీమాపాండే,

తెలంగాణ కామర్స్ ఇండస్ట్రీ ఉమెన్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ మాధవి తదితరులు హాజరయ్యారు. మహిళల సాధికారతే, సమాజ అభివృద్ధి అని పేర్కొన్నారు.
వరంగల్ లో ఓసిటి గ్రౌండ్స్ లో మై భారత్ ఆద్వర్యంలో క్రీడా పోటీలు జరిగాయి. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, యూత్ ఆఫీసర్ అన్వేష్ చింతల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

….MSV, RNU & PTC WARANGAL

**ఖేల్ మహోత్సవ్**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి వారిని జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారు చేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ ను నిర్వహిస్తున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట సభ్యురాలు డి.కె. అరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

**బైట్ డి.కె. అరుణ**

**పీటీసీ – మహబూబ్ నగర్**

**ఖేలో ఇండియా**

కరీంనగర్ జిల్లావ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు స్వచ్చంద సంస్థలు క్రీడా పోటీలు నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ ఆర్డీవో కె. మహేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మొత్తం 30 పతకాలను క్రీడాకారులకు బహుకరించారు.

**లక్ష్మీకిరణ్ అదనపు కలెక్టర్ బైట్ ………………**

………పిటిసి, కరీంనగర్

**"ఉమెన్ వెల్నెస్ సమ్మిట్–2026" మంత్రి సీతక్క**

హైదరాబాద్ మాదాపూర్‌లోని హైటెక్స్ లో ఒమేగా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన, "ఉమెన్ వెల్నెస్ సమ్మిట్–2026" కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో అన్ని సాధించగలరని, అందుకే ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

**........ప్రెస్ నోట్**

**మహిళా దినోత్సవ వేడుకలు**

మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలపడాలని ఆమె సూచించారు.

భద్రాది కొత్తగూడెం జిల్లాలోని కేంద్ర గ్రంథాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. గ్రంథాలయ ఛైర్మన్ పసుపులేటి వీరబాబు, కార్యదర్శి కె.కరుణకుమారి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

.......PTC Asifabad, Badadri Kothagudem

**మహిళా దినోత్సవం – కొండా సురేఖ**

మహిళలను ఆర్థికంగా స్వయం సంవృద్ధి సాధించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని శివ నగర్ లో జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ మైనార్టీస్ మహిళా శక్తి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 400 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు.

**.....పీటీసీ - వరంగల్**

**కామారెడ్డి మహిళా దినోత్సవం**

ప్రస్తుత సమాజంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మహిళా సాధికారత సాధిస్తే తద్వారా కుటుంబం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తాయని ఆమె అన్నారు. మహిళా దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

**........పీటీసీ - కామారెడ్డి**

**హాకీ మ్యాచ్**

2026 మహిళల హాకీ ప్రపంచ కప్ అర్హత మ్యాచ్ లు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈరోజు నుంచి ఈ నెల 14వ తేదీ వరకు జరుగుతాయి. ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు తలపడుతున్నాయి.సలీమా టెటే సారథ్యంలోని భారత జట్టు ఇవాళ రాత్రి ఏడున్నర గంటలకు ఉరుగ్వే తో తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టోర్నీలో టాప్ 3లో నిలిచిన జట్లు నేరుగా బెల్జియం, నెదర్లాండ్స్ లో జరిగే ప్రపంచ కప్ కు అర్హత సాధిస్తాయి.

**......పీటీసీ - హైదరాబాద్**

**HPV టీకా**

గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షణ కల్పించేందుకు HPV టీకాను బాలికలకు వేసేందుకు ఖమ్మం జిల్లావ్యాప్తంగా ఏర్పాట్లు చేశారు. ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఈ రోజు ఖమ్మం జనరల్ హాస్పిటల్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రారంభించారు. 14,15 ఏళ్ళ బాలికలకు ప్రభుత్వం ఉచితంగా ఈ టీకా అందిస్తుందని ఆయన తెలిపారు.

నల్లగొండ జిల్లాలో HPV టీకా కార్యక్రమాన్ని కలెక్టర్ బి.చంద్రశేఖర్ ప్రారంభించారు.

.....పిటిసి, ఖమ్మం, నల్లగొండ

**భువనేశ్వరి మాత**

కామారెడ్డి జిల్లా భిక్కనూర్ గ్రామంలోని మాతా భువనేశ్వరి సహిత శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. రేపు గంగా పార్వతి సహిత సిద్ధ రామేశ్వర స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తారు.

**........పీఎస్**

**మోటివేషనల్ సెషన్ గైడెన్స్**

పదో తరగతి విద్యార్థులు మోటివేషనల్ సెషన్ గైడెన్స్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి కోరారు. ఈ నెల 9 నుంచి టీ శాట్ ఛానెల్ లో ఉదయం పదిన్నర గంటల నుంచి పన్నెండున్నర గంటల వరకు ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్లా**

**పట్టు చీర**

రాజన్న సిరిసిల్లా జిల్లా, సిరిసిల్లా కు చెందిన ప్రముఖ చేనేత కళాకారుడు వెల్దీ హరిప్రసాద్, రేఖా దంపతులు భారత నారీ శక్తిని ప్రతిబింబించేలా అద్భుతమైన చీరను నేసి ఈ రోజును ఆవిష్కరించారు. మూడు నెలల పాటు శ్రమించి దీనిని రూపొందించినట్టు వారు తెలిపారు.

**.........పిటిసి, రాజన్న సిరిసిల్లా**

**చిన్నారుల హత్య**

కామారెడ్డిలో ముగ్గురు చిన్నారులు కనిపించకుండా పోయిన కేసులో ఆ ముగ్గురు చిన్నారుల మృతదేహాలను పోలీసులు కామారెడ్డి పెద్ద చెరువులో కనుగొన్నారు. కామారెడ్డిలోని ఆర్.బి నగర్ కాలనీకి చెందిన ఈ ముగ్గురు చిన్నారులు అదృశ్యమైనట్లు ముందు పోలీస్ స్టేషన్ లో

కేసు నమోదైంది. ఈ కేసులో అనుమానితుడైన తండ్రిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**పీటీసీ - కామారెడ్డి**

**బదిలీలు....**

జనగామ జిల్లాలో భారీగా పంచాయతీ కార్యదర్శుల బదిలీలు జరిగాయి. ఈ మేరకు జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 160 మంది పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**........పిటిసి - జనగామ**